

పడిపూజలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ

కవాడిగూడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం దోమలగూడ గగన్‌మహల్‌లో అయ్యప్పస్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములతో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, అఖిల భారత ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కవాడిగూడ కార్పొరేటర్ జి. రచనశ్రీ. బీజేపీ నేతలు హాజరయ్యారు. పూజారి కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు, ప్రశాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

లలితానగర్‌లో...



అడిక్‌మెట్ డివిజన్ లలితానగర్‌లో రాంనగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు తొలుపునూరి సత్యనారాయణ గుప్తా, మల్లేషం గుప్తాల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠాజైసింహ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. **(రాంనగర్, ఆంధ్రజ్యోతి)**

ఆకట్టుకున్న మహ్మద్ రఫీ గానవిభావరి

చిక్కడపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాగమాధురి సంస్థ 47వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం త్యాగరాయగానసభలో నిర్వహించిన మహ్మద్‌రఫీ గానవిభావరి శ్రోతలను ఆకట్టుకుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, గాయకుడు ఏవీ పుల్లారావు పర్యవేక్షణలో ఆయనతో పాటు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి ఎన్. శ్రీనివాసులు, ఆనంద్‌కుమార్, జెబా, ఫిరోజ్‌ఖాన్, జ్యోతి, స్వప్న, ఉదయ్ తదితరులు రఫీ 100వ జయంతి సందర్భంగా పాడిన పాటలు శ్రోతలను అలరించాయి. ఈ సందర్భంగా గాయనీగాయకులను పుల్లారావు అభినందించారు.



చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ ఆవరణను శుభ్రం చేస్తున్న ఉమేశ్, పూస రాజు తదితరులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చిక్కడపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ కమిటీ సభ్యుడు పూస రాజు అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ ఓబీసీ మోర్చా కన్వీనర్ మెతుకు ఉమేష్ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా లైబ్రరీ పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని వాజ్‌పేయిని దేశ ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ రమేష్‌రామ్, సాయిచంద్, శ్రీకాంత్, పిఎన్ చారి, కుమార్‌గౌడ్, రాజశేఖర్, శ్రీనివాస్ ముదిరాజ్, గంటా శ్రీను, బిజ్జి కనకేష్, నవీన్‌కుమార్, సురేష్‌సత్యం, ప్రకాష్‌యాదవ్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

రాంనగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో రాష్ట్ర బీసీ లెక్చరర్స్ సంఘం సమావేశం అసోసియేషన్ అధ్యక్షుడు కె సుదర్శన్, విఠల్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీలకు ఎస్సీ ఎస్టీల మాదిరిగా అట్రాసిటి ప్రొటెక్షన్ కల్పించాలని అన్నారు. బీసీ ఉద్యోగ ఖాళీలను అన్ని శాఖల్లో భర్తీ చేయాలని అన్నారు. బీసీ విద్యార్థుల సంక్షేమం, ఉన్నత చదవులకు ప్రోత్సాహకాలు కల్పించాలని అన్నారు. బీసీ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, మామిడి విఠల్, కోశాధికారి గుడిగె కొండయ్య, పరశురాం, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు స్రవంతి, వెంకట్‌రాములు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను క్రిస్మస్ ట్రీ, వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

(ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం)



పార్సిగుట్ట చర్చిలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, మురళీమోజెస్ తదితరులు

పార్శిగుట్టలో...

ముషీరాబాద్ డివిజన్ పార్శిగుట్టలోని చర్చిలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మురళీమోజెస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చర్చి పాస్టర్లు బ్రదర్ శ్యామ్ అబ్రహ్మం, బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హెబ్రోన్ చర్చిలో..

చిక్కడపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గోల్కొండ చౌరస్తాలోని ప్రఖ్యాత హెబ్రోన్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా పెద్దఎత్తున ప్రార్థనలు జరిగాయి. వేలాది మంది క్రైస్తవులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి సొసైటీ ప్రతినిధి జోసెఫ్ పి. కురియన్‌తోపాటు పాస్టర్లు ఏసు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. చర్చి సొసైటీ ప్రతినిధి జి. కృపవరం తదితరులు పాల్గొన్నారు.

బేతేల్ గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో..


గోల్నాక, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌కు చెందిన బేతేల్ గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో అంబర్‌పేట సీపీఎల్ రోడ్‌లోని ఏకే పంక్షన్ ప్లాజా హాల్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ సుధాకర్ వరకుమార్ తదితరులు పాల్గొన్నారు క్రైస్తవులకు కార్పొరేటర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



హెబ్రోన్ చర్చిలో దైవసందేశం వినిపిస్తున్న పాస్టర్లు, జోసెఫ్ పి.కురియన్



ఏకే ఫంక్షన్ ప్లాజా హాల్‌లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



కాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నా డానియల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, జీఎస్ కేశవ్ తదితరులు



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర మైనార్టీ కమిషన్ మాజీ వైస్ చైర్మన్ బి శంకర్ లూక్, రాజీవ్‌సాగర్, సాల్మన్‌రాజు తదితరులు



ప్రేయర్‌పవర్ చర్చిలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

క్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎమ్మెల్యే

ముషీరాబాద్, డిసెం బరు 25 (ఆంధ్ర జ్యోతి): ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బు ధవారం రాంనగర్ ప్రేయర్‌పవర్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుప్రభు బోధనలను మేరకు ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, క్షమా గుణం కలిగి ఉండాలన్నారు. అనంతరం క్రి స్మస్ కేక్‌లను పంపి ణీ చేశారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రేయర్ పవర్ చర్చి పాస్టర్ శ్యామ్ అబ్రహం, పార్టీ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, ఎయిర్‌టెల్ రాజు, కృపావరం, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కార్యాలయంలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, మహిళా నాయకురాలు అడ్వకేట్ యమునా గౌడ్, పార్టీ నేతలు

దళితుల ఆశాజ్యోతి మాజీ మంత్రి టీఎన్ సదాలక్ష్మి

కవాడిగూడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలిదశ ఉద్యమకారిణి, దళితుల ఆశాజ్యోతి, ఎస్సీ వర్గకరణ కోసం అహర్నిషలు పాటుపడిన మహోన్నత వ్యక్తి మాజీ మంత్రి టీఎన్ సదాలక్ష్మి అని పలువురు వక్తలు కొనియాడారు. ఇందిరా పార్కు చౌరస్తాలో ఆమె విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. టీఎన్ సదాలక్ష్మి జయంతి ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ వంశ తిలక్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు ధర్నాచౌక్ ఆమె జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రులు కె.జానారెడ్డి, పుష్పలీల, మాజీ ఐఆర్ఎస్ అధికారి భరత్‌భూషణ్, బీఎస్పీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్, ప్రముఖ కవి జూపాక సుభద్ర, బహుజన గాయకుడు సుక్క రామనర్సయ్య, దళిత సంఘాల నాయకులు పోకల కిరణ్ మాదిగలు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించినందుకు డాక్టర్ వంశ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మేడి రమణ, నందు నరసింహారావు, తిరుపతి, పుంజాల సుధాక్, కృపాకర్‌మాదిగ, గొల్లపల్లి దయానంద్ తదితర నాయకులు కార్యకర్తలతో పాటు దళిత సంఘాల నేతలు, ఆమె అభిమానులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు.



ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మాజీ మంత్రి టీఎన్ సదాలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి జానారెడ్డి , జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ డాక్టర్ వంశ తిలక్ తదితరులు

సామాజిక చైతన్య రచయిత ఉన్నవ లక్ష్మీనారాయణ

చిక్కడపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నూరు సంవత్సరాల నాడే మాలపల్లి నవల రాసి సమాజంలోని రుగ్మతలను ఎండగట్టిన ఉన్నవ లక్ష్మీనారాయణ సామాజిక చైతన్య రచయిత అని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. నాళేశ్వరం శంకరం అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఉన్నవ లక్ష్మీనారాయణ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన గానసభలోని కళామారుతి వేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ, తెలుగునవలా సాహిత్యంలో ఉన్నవ లక్ష్మీనారాయణకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన రచయితగానే కాకుండా గాంధీజీ పిలుపునందుకుని దళిత దీనజన ఉద్ధరణకు కార్యాచరణ చేపట్టిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ కవుల సంఘం అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్‌బీ రామ్, వ్యాసకర్త మిద్దె సురేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాళేశ్వరం శంకరం



వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార సమావేశంలో మాట్లాడుతున్న జి.సంజీవ్‌రెడ్డి

'వీఎస్టీ' అధ్యక్షుడిగా గెలిపిస్తే 4 ఇంక్రిమెంట్లు ఇప్పిస్తా

- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవ్‌రెడ్డి

రాంనగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వీఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా తనను గెలిపిస్తే కంపెనీలోని 386 మంది కార్మికులకు, నాలుగు ఇంక్రిమెంట్లు, ప్రతినెలా నాలుగు వేల షిఫ్టింగ్ బెనిఫిట్‌లు ఇప్పిస్తానని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. బుధవారం అడిక్‌మెట్‌లో జరిగిన జి. సంజీవరెడ్డి గ్రూప్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2027లో జరిగే లాంగ్ టర్మ్ అగ్రిమెంట్ (ఎల్‌టీఏ)లో ప్రతి కార్మికుడికి డీఏను సరిసమానంగా ఇప్పిస్తానన్నారు. వీఎస్టీ ఆజామాబాద్‌లో ఉన్న వర్కింగ్ కండిషన్‌ను తూప్రాన్‌లో కూడా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ప్రస్తుతం యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి కంపెనీని తూప్రాన్‌కు తరలించి కార్మికులకు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు ఈనెల 28న జరిగే ఎన్నికల్లో కార్మికులందూ అధిక సంఖ్యలో పాల్గొని తన ఎన్నికల గుర్తు త్రాసు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంజీవరెడ్డి కోరారు. సమావేశంలో సంజీవరెడ్డి గ్రూప్ కార్మిక నాయకులు కె రాజు. ఎల్‌డి పాల్, శ్రీనివాస్‌యాదవ్, నాగేష్, సమద్, జానకి రామ్, కృష్ణరెడ్డి, డి శ్రీనివాస్, ఐఎన్‌టియుసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డి చంద్రశేఖర్, విజయ్‌కుమార్‌యాదవ్, ఎన్‌అంజిరెడ్డి పాల్గొన్నారు.

నీతి, నిజాయితీకి మారుపేరు వాజ్‌పేయి

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. రెండు నియోజక వర్గాల్లో జరిగిన వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీతి నిజాయితీ, సుపరిపాలనకు మార్గ దర్శకుడు వాజ్‌పేయి అని అన్నారు.

వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి ఆధ్వర్యంలో దాదాపు 60 మంది జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు శాలువతో సత్కరించి పండ్లు, సీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో కార్పొరేటర్ వై అమృత ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ రెండు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ. మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకల సందర్భంగా ఏడాది పాటు పలు కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. గౌతమ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందకిషోర్ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెరమేష్ యాదవ్, కోశాధికారి ఎ. సూర్య ప్రకాష్ సింగ్, అధికార ప్రతినిధులు ఎడెల్లి అజయ్‌కుమార్, చిట్టి శ్రీధర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు వినోద్ యాదవ్, నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్ రాజ్, నాయకులు కృష్ణ కుమార్ క్షీరసాగర్ , భీమ్ రాజ్, ఆర్.సంతోష్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించిన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, బీజేపీ నేతలు పి. సాయికృష్ణయాదవ్, ఆర్. శేషసాయి, ఆర్ నరేష్ తదితరులు



ఇందిరాపార్కు చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కవాడిగూడ కార్పొరేటర్ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం, మాజీ కార్పొరేటర్ రవీందర్ తదితులు



బాగ్‌లింగంపల్లిలో జీహెచ్ఎంసీ కార్మికలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి బీజేపీ నేతలు ఉపేందర్ తదితరులు



రాంనగర్‌లోని లక్ష్మమ్మపార్కులో జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి గౌరీ శంకర్, నాయకులు పూసరాజు, రమేష్‌రాం తదితరులు



వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని సన్మానించి స్వీట్లు తినిపిస్తున్న బీజేపీ రాష్ట్ర సహ కోశాధికారి డాక్టర్ ఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



కాచిగూడలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ముషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మూడుసార్లు దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేసి వాజ్‌పేయి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారని బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం. నవీన్ గౌడ్ అన్నారు. బుధవారం వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా ముషీరాబాద్‌లో పారిశుధ్య కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్, బీజేవైఎం నగర కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగానగర్‌లో...

గోల్నాక, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ గోల్నాక డివిజన్ ఆధ్వర్యంలో గంగానగర్‌లో మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ డివిజన్ అధ్యక్షుడు మూల రవీందర్‌గౌడ్, పార్టీ నాయకులు కేసరి నర్సింగ్‌రావు,యాదవ్, కర్రి రవీందర్, ఎస్.శ్రీధర్‌గౌడ్, ఎస్.రాజేష్, బి.ఈశ్వర్‌రావు, మహ్మద్ సలీమ్, గాజుల గోపాల్, ఆర్.సతీష్, జి.వంశీకృ, పి.రాకేష్, ఎం.అరుణ్‌కుమార్, శ్రీనివాస్, బి.సాయియాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాగ్‌అంబర్‌పేటలో...

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గరిగబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేట అయ్యప్పటెంపుల్ లేన్ లో వాజ్‌పాయి జయంతిని నిర్వహించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్, నాయకులు సి.కృష్ణాగౌడ్, అచ్చిని రమేష్, చుక్క జగన్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు.



స్వీపర్లకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

పండ్లు పంపిణీ

చిక్కడపల్లి : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనీ వినయ్‌కుమార్ అన్నారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా బుధవారం డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, పార్టీనేతలు రత్నసాయిచంద్, శ్రీకాంత్, దామోదర్, సాయిరెడ్డి, కృష్ణ, భారత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లో పారిశుధ్య కార్మికులకు స్వీట్లు తినిపిస్తున్న బీజేపీ నేత ఎం.నవీన్ గౌడ్



గరిగబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మూల రవీందర్‌గౌడ్ తదితరులు